మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 25 ఫిబ్రవరి 2024 పేజీలు 8

# దేశాభివృద్ధి మోడీతోనే సాధ్యం

- ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం ఖాయం
- రానున్న పార్లమెంటులో 4వందల సీట్లు బిజెపి కైవసం
- మోడీకి రాహుల్ గాంధీకి నక్కకు నాగలోకానికి ఉన్న తేడా
- ప్రపంచ దేశాలకు దిక్సూచిగా భారతదేశం అభివృద్ధి
- రానున్న పార్లమెంటులో బిజెపి, కాంగ్రెస్ పోటీ, బిఆర్ఎస్ కనుమరుగు ఖాయం
- ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దేశాభివృద్ధి మోడితోనే సాధ్యమవుతుందని, ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం ఖాయమని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి లతో కలిసి ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సంకల్ప యాత్ర తో ప్రజలను సమయత్తం చేస్తున్నామన్నారు, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బిజెపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, 4వందల సీట్లు రావడం ఖాయమన్నారు, అసెంబ్లీ ఎన్నికలకు, పార్లమెంటు ఎన్నికలకు వ్యత్యాసం ఉంటుందని, ఎంపీ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుందన్నారు, ఈ పార్లమెంటులో బి ఆర్ ఎస్ కనుమరుగు కావడం ఖాయమన్నారు, నరేంద్ర మోడీకి, రాహుల్ గాంధీకి నక్కకు నాగ లోకానికి ఉన్న తేడా అని విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేయకపోతే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారన్నారు, బిజెపికి క్యాడర్ లేదనడం సరైంది కాదని, బిజెపి నిబద్ధత కలిగిన పార్టీ అని జాతీయ, హిందుత్వ భావజాలం కలిగి ఉన్నదని ఆయన పేర్కొన్నారు, ప్రపంచ దేశాలకు దిక్సూచిగా భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు, అయోధ్యలో రామ మందిరం నిర్మించడం గొప్ప విషయమని అది మోడీకే దక్కుతుందన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేయడం లేదని, ఆ పథకాలను వివరించేందుకే విజయ సంకల్ప యాత్ర చేస్తున్నట్లు పేర్కొన్నారు, విద్యా వైద్యం ఉపాధి కల్పనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని

2లో

# సౌకర్యాలను మెరుగు పరుస్తాం

## - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** గ్రామాల్లో ప్రజా సౌకర్యాలను మెరుగుపరచడానికి తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం కౌకుంట్ల మండల కేంద్రంలోని వివిధ గ్రామాలైన పుట్టపల్లి, వెంకటగిరి, వెంకంపల్లి, రేకులం పల్లి, పెరుర్, ముచ్చింతల, దాసరపల్లి ,అప్పంపల్లి, తిరుమలాపూర్, గ్రామాలలో సిసి రోడ్ల పనులను భూమి పూజ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో గ్రామాలు వెనుకబడి పోయాయి అన్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు. గ్రామాల్లో అవసరమున్న చోట సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. కాంగ్రెస్ లోనే అభివృద్ధి సాధ్యమని గతంలో కాంగ్రెస్ హయాంలోనే చేసిన పనులు కనిపిస్తున్నాయని అన్నారు. ఆరు గ్యారంటీలను పేదలందరికీ అందించడమే ధ్యేయమని తెలిపారు. చెప్పిన మాట నిలబెట్టే విధంగా, 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, కరెంటు విషయంలో కూడా రెండు వందల యూనిట్లు ఉచితంగా ఇస్తామని ఆ పథకాల కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల్లో శ్రీకారం చుట్టబోతున్నారు తెలిపారు. ఏవైతే



మిగతా 2లో

# మెడికల్ కళాశాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్‌నగర్,(నారాయణపేట) మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాలో మెడికల్ కళాశాల నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. శనివారం నారాయణపేట మండలంలోని అప్పక్‌పల్లి వద్ద నిర్మిస్తున్న నూతన జిల్లా ఆస్పత్రి భవన%శీ%లో కొనసాగుతున్న మెడికల్ కళాశాల వసతి, సౌకర్యాల పనులను పరిశీలించారు. నూతన జిల్లా ఆస్పత్రి భవనంలోని రెండో అంతస్తులో 50 మంది విద్యార్థులతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి ప్రారంభించాలని నిర్ణయించిన కలెక్టర్ అందుకు కావాల్సిన తరగతి గదులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపన్యాసకుల గదులు, లైబ్రరీ, ల్యాబ్ల్ లు, అడ్మిన్ బ్లాక్, అనాటమీ డిపార్ట్మెంట్, ఫిజియాలజీ, బయో కెమిస్ట్, ల్యాబ్ లు, లెక్చర్ హాల్స్, ప్రొఫెసర్స్ రూమ్స్, ట్యూటర్ రూమ్స్, డెమో రూమ్స్ ను పనులు ఎంత వరకు వచ్చాయని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గదులన్నింటిని తిరిగి పనులను చూశారు. నిర్మాణ పనులను మరింత వేగిరం చేయాలని ఆదేశించారు.

# సేంద్రియ, రసాయన ఎరువులవాడకంతోనే దేశ ఆహార భద్రత సాధ్యం




**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** పంటలలో నాణ్యమైన, అధిక దిగుబడులు సాధించుటలో ఎరువుల ప్రాముఖ్యత చాలా ఉందని, దేశంలో ఆహార భద్రత కల్పించడం లో పోషకాల అందుబాటు తప్పనిసరి అని నిపుణులు, శాస్త్రవేత్తలు, ఎరువుల పరిశ్రమల ప్రతినిధులు పేర్కొన్నారు. మోజర్లలోని ఉద్యాన కళాశాల, ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ ఓరియంటేషన్ కార్యక్రమానికి ఉద్యానవర్సిటీ డీన్ డాక్టర్ ఎం. రాజశేఖర్, ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సౌత్ రీజియన్ హెడ్, ఎం వై ఎన్ మూర్తి, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, సాయిల్, సైన్స్ నిపుణులు డాక్టర్ జి. పద్మజ హాజరయ్యారు. తదనంతరం వారు మాట్లాడుతూ%ా% సరైన మోతాదులో సేంద్రియ, రసాయన ఎరువులు వాడాలని, భూసార పరీక్షలు చేయించి, అనుగుణంగా ఎరువులు వాడితే భూములు సుస్థిరంగా, ఫలవంతంగా ఉంటాయన్నారు. నిపుణుల సిఫారసు మేరకు ఎరువులు వాడితే, పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చని ఎరువుల వినియోగ సామర్థ్యం సైతం పెరుగుతుందని తెలిపారు. సేంద్రియ ఎరువుల తయారీకి సైతం పరిశ్రమలు సిద్దంగా ఉన్నాయని పలువురు వక్తలు తెలిపారు. ఎరువుల తయారీ విధానం, ఎరువుల రవాణా, ఆధునిక ఎరువుల అవశ్యకత, ఫర్టిగేషన్ పై విద్యార్థులకు, ప్రొఫెసర్లకు పరిశ్రమల ప్రతినిధులు వివరించారు. ఎరువుల దిగుమతులు, సుస్థిర వ్యవసాయానికి నానో ఎరువులతో ఉపయోగం, ఎరువుల అమ్మకాలలో మెలకువలు, పి వో ఎస్ మిషన్ల ద్వారా ఎరువుల విక్రయాలపై ఉద్యాన విద్యార్థులకు అవగాహన కల్పించారు. పంటల వారీగా ఫర్టిగేషన్ విధానం, లాభాలపై నేటాఫిమ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏఎస్ సుబ్బారావు వివరించారు.

***ఇజ్రాయిల్ తరహాలో ఎరువుల వాడకం ముఖ్యం ..*** సరైన మోతాదులో సరైన సమయంలో నిర్దేశించిన పంటకు రసాయన ఎరువులు వాడినప్పటికీ కూడా నాణ్యతలో, దిగుబడిలో ప్రపంచానికే ఇజ్రాయిల్ పాఠాలు నేర్పుతుందని, వాటిని భారతదేశంలో కూడా

మిగతా 2లో

# కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహబూబ్ నగర్ పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అదనపు కలెక్టర్(రెవెన్యూ) మోహన్ రావు సంబంధిత అధికారులతో కలిసి యూనివర్సిటీలో ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలకు సంబందించి, యూనివర్సిటీ ఫార్మా సూటికల్ సైన్సెస్ భవనంలో షాద్‌నగర్, లైబ్రరీ భవనంలో కొడంగల్, ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్‌లో నారాయణ పేట,మక్తల్ నియోజకవర్గాల కౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఇందులో భాగంగా స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్ ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు చేశారు. సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్, డి.ఎస్.పి.రమణా రెడ్డి, అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## దేశాభివృద్ధి మోడీతోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

నిప్పులు చెరిగారు, అనంతరం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ పొద్దుతిరుగుడు పువ్వుల పూటకు ఒక పార్టీ మారే మంత్రి జూపల్లి కృష్ణారావు బిజెపిని విమర్శించే అర్హత లేదని మండిపడ్డారు, ఏ పార్టీ అధికారంలోకి ఉంటే ఆ పార్టీలో చేరడం ఆయనకు అలవాటు అని అలాంటి వ్యక్తి బీజేపీని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు, యాక్సిడెంటల్ గా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అనుకోకుండా మంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు, జూపల్లికి చేతనైతే పి ఆర్ ఎల్ ఐ పూర్తి చేయాలని, అదేవిధంగా కేఎల్ఐ, డి82 కాల్వ పనులు పూర్తి చేసి భూ నిర్వాసితులను ఆదుకోవాలన్నారు, రైల్వే లైన్ కు భూ సేకరణ చేస్తారా అని మంత్రి జూపల్లికి ఆచారి సవాల్ చేశారు, రానున్న పార్లమెంటులో తెలంగాణలో బిజెపి అభ్యర్థులకే పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు, నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు, ఎల్లేని సుధాకర్ రావు, శ్రీవర్ధన్ రెడ్డి, దుర్గాప్రసాద్, దిలీపాచారి, బండేలా రామచంద్రారెడ్డి, యేన్నం శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్, చిందం కృష్ణయ్య, నరెడ్ల శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, హరి ప్రసాద్, అభిలాష్ రెడ్డి, సురేందర్ గౌడ్, రవి గౌడ్, బోడ నరసింహ, విజయ్, రామ్ రెడ్డి, గంగాధర్, లక్ష్మయ్య గౌడ్, నరేష్ చారి, చందు తదితరులు ఉన్నారు.

## సౌకర్యాలను మెరుగు పరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు హామీ ఇచ్చామో హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తామని చెప్పి, చెప్పిన విధంగానే వచ్చిన వంద రోజుల్లోపే నాలుగు గ్యారెంటీ పథకాలను ఇలా అందుబాటులోకి తీసుకో రాబోతున్నాం. మిగతా పథకాలు కూడా ముఖ్యంగా రుణమాఫీ ,రుణమాఫీ విషయంలో మేము రాజీ పడే ప్రసక్తే లేదు ఆ రోజూ రైతులకు చెప్పినము, ఖచ్చితంగా రైతుబంధు పూర్తి చేస్తాం ,రుణమాఫీ కూడా కచ్చితంగా చేసి తీరుతామని అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, బాబు రెడ్డి, హన్మంతు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,నాగరాజు, శేఖర్,తిరుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సలాం పాషా, కురువ మన్యం, చంద్రయ్య ,కృష్ణయ్య, కౌకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రభు, నరేశ్, రవీందర్ రెడ్డి, పూజారి మఠం సురేష్ స్వామి,మరియు వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేంద్రియ, రసాయన ఎరువులవాడకంతోనే దేశ ఆహార భద్రత సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

అవలంబించాల్సిన అవసరం ఉందని ఉద్యాన వర్సిటీ డీన్ డాక్టర్ ఎం. రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొా% సేంద్రియ ఎరువులను సైతం భారీగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఆ మేరకు ఉత్పత్తిని సైతం పెంచాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పిస్తే మరిన్ని ఫలితాలు సాధించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ ఏజీఎం గోవిందరావు, కె సురేష్, స్పిక్ మేనేజర్ జి సురేష్, ఇఫ్కో స్టేట్ మేనేజర్ కృపా శంకర్, ఇండియా పొటాష్ మేనేజర్ ఏం జాఫర్, ఇఫ్ కో స్టేట్ మార్కెట్ మేనేజర్ పి రామకృష్ణ, ప్రొఫెసర్లు డాక్టర్ పూర్ణిమ మిశ్రా, డాక్టర్ షహనాజ్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ గౌతమి, డాక్టర్ విద్య, డాక్టర్ శ్రీనివాస్, 150 మంది విద్యార్థులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు

– ***వర్సిటీ డీన్ డాక్టర్ ఎం. రాజశేఖర్***

## వదంతులు నమ్మవద్దు : ఎస్ఐఆర్ శేఖర్

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆయా గ్రామాలలో పిల్లలు ఎత్తుకు వెళుతున్నారంటూ సోషల్ మీడియాలో హల్‌చల్ కావడంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఆయా గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నారని గత కొద్ది రోజులుగా మండలంలో ఆయా గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు.ఆ గ్రామంలో పిల్లలు ఎత్తుకు వెళ్లే వాళ్ళు వచ్చారంటూ జోరుగా ప్రచారం కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా శుక్రవారం లాల్ కోట గ్రామంలో అనుమానిత వ్యక్తి సంచారంతో గ్రామస్తులు అతని పట్టుకుని వివరాలు అడిగిన చెప్పకపోవడంతో పిల్లలను ఎత్తుకుపోయే వ్యక్తి అంటూ గ్రామస్తులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ



విషయంపై ఎస్ఐ ఆర్.శేఖర్ ను సంప్రదించగా మండలంలోని ప్రజలు సోషల్ మీడియాలో పిల్లని ఎత్తుకు వెళ్లి వారంటూ ప్రచారం జరుగుతున్న వాటిపై అప్రమత్తంగా ఉండాలని ఈ వదంతులను నమ్మకూడదని ఆయన తెలిపారు. లాల్ కోట గ్రామంలో అనుమానితవ్యక్తి నీ విచారించగా నల్గొండ జిల్లా దేవరకొండ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందని ఇతని పేరు వకుడోత్ శీను నాయక్ అలియాస్ శంకర్ నాయక్ అని ఇతని కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా తెలుసుకోగ గత కొద్దిరోజులుగా ఇతనికి మతిస్థిమితం లేక ఇంటి వద్ద ఉండకుండా ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాడని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్సై తెలిపారు.ఎవరైనా మండలంలోని ఆయా గ్రామాలలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై మండల ప్రజలను కోరారు.సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని ఎస్సై తెలిపారు.

## మన్యంకొండ జాతరలో యూత్ రెడ్ క్రాస్ సేవలు



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లాలోని మన్యంకొండ బ్రహ్మోత్సవం (జాతర) లో భాగంగా శనివారం జరిగిన వెంకటేశ్వర స్వామివారి రథోత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవలందించారు. ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 80, పాలమూరు యూనివర్సిటీ నుంచి 20 మంది యూత్ రెడ్ క్రాస్ విద్యార్థులు స్వామివారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా క్యూ క్రమ పద్ధతిలో వెళ్లే విధంగా తోడ్పాటు అందించారు. భక్తులకు త్రాగునీరు, అన్న ప్రసాదములు వడ్డించారు. కార్యక్రమం లో ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ ఎన్టీఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమార్, యూత్ కోఆర్డినేటర్ రాజేశ్వరి, యూత్ క్రాస్ కోఆర్డినేటర్, డాక్టర్ సి బాబుల్ రెడ్డి, రెడ్ క్రాస్ స్టాఫ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎఎస్ఐ



**కృష్ణ మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఎస్ఐ సురేందర్ బాబు అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్, ప్రధాన చౌరస్తాలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు,గొలుసు దొంగతనాలపై, అపరిమిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని యువకులు,ప్రజలకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సురేందర్ బాబు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ భరత్, హోం గార్డ్ వెంకటరామిరెడ్డి, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ఇస్రంపల్లి గ్రామంలో ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు ఇస్రంపల్లి రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, సలాం పాషా, కురువ మన్యం, రాకేష్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత కుటుంబాలను ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పర్దీపూర్ గ్రామంలో శుక్రవారం విద్యుత్ షాక్ గురై ఇద్దరు రైతులు పూజారి మల్లప్ప, గాదె మోహన్ రెడ్డిలు మృత్యువాత పడిన ఘటన మండల ప్రజలకు తెలిసిందే. శనివారం మృతుల కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు పరామర్శించారు. ఇరువురు రైతుల పార్థివదేహాలపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. విద్యుత్ షాక్‌తోమరణించిన రైతు కుటుంబాలను విద్యుత్ శాఖ అధికారులు ఆదుకునేలా చూడాలని కోరారు.వీరి వెంట ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటిఆర్ హాజరయ్యే సమావేశానికి బీఆర్ఎస్ శ్రేణులు తరలి రండి

### - సింగిల్ విండో అధ్యక్షులు జంబుల హన్మంత్ రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడానికి నేడు అచ్చంపేటలో నిర్వహించే బిఆర్ఎస్ సమావేశానికి కు లింగాల మండలం నుంచి బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని సింగిల్ విండో అధ్యక్షులు జంబుల హన్మంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో నేడు ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేయనున్నాడని తెలిపారు. కావున నియోజకవర్గ స్థాయి సమావేశానికి మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు, నాయకులు, కార్యకర్తలకు, అభిమానులు పిలుపునిచ్చారు.

## కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం లక్ష్మీనారాయణ స్వామి : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి అని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. శనివారం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయంలో నిర్వహించిన కళ్యాణంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగారెడ్డి గూడ గ్రామంతో పాటు జడ్చర్ల నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనంపల్లి శశికళ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి గ్రామస్తులు, పలు పార్టీల నాయకులు, గ్రామ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎంఈఓ వెంకటయ్య

**రాజాపూర్:** కల్లేపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ వెంకటయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ గౌడ్ బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన వారిలో డీఈఓగా పూజిత, ఎంఈఓగా అక్షిత, జిహెచ్ఎంగా విజయ్, హెచ్ఎంగా హరిబాబు, తో పాటు 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండిత్ కె.జంగయ్య, హిందీ పండిత్ వేణుగోపాల్, ఎస్ జీ టిలు, రవీంద్ర నాయక్, సుజాత, ప్రసన్నలక్ష్మి, నాగయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కృష్ణ మేజర్ న్యూస్ :** ఖాన్ దొడ్డి లో ఉపాధిహామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా మంజురైనా రూ 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజప్ప గౌడ్, శ్రీనివాసులు, తిప్పయ్య, పంచాయతీ కార్యదర్శి శివరాజ్, అశోక్, మల్లిఖార్జున్, వెంకటేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కై కృషి : ఎమ్మెల్యే

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు.శనివారం ఉమ్మడి మండల పరిధిలోని ముచ్చింతల, అప్పంపల్లి, దాసర్ పల్లి, తిరుమలాపూర్ గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఒక్కొక్క గ్రామంలో 10 లక్షలతో వేస్తున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.అప్పంపల్లికి చెందిన బోయ చందు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు మైపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి భగవంతు కె .మోష ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజు ఉదయం 8 గంటలకు కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ ,121 చెక్కులను గౌ, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు మండల తహశీల్దార్ దయాకర్ రెడ్డి తెలిపారు. కావున లబ్దిదారులు హాజరుకావాలని కోరారు.

## ముస్లిం స్మశాన వాటిక సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధి పనులను కాంగ్రెస్ నాయకులు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు వెంకటేష్, బ్రహ్మం, విభూది నారాయణ, లక్ష్మీ రవి, సుమిత్ర యాదగిరి, కాంగ్రెస్ నాయకులు కృష్ణ బాబు, మన్యంకొండ, లతీఫ్, అస్లాం,మన్సూర్ అలీ, జహంగీర్,ఫజల్, సమీర్, సోఫీ, తదితరులు పాల్గొన్నారు.

## బాలాంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదానం

**మక్తల్, మేజర్ న్యూస్:** పట్టణంలోని చెరువుకట్ట సమీపంలో ఉన్న బాలాంజనేయస్వామి ఆలయం వద్ద పౌర్ణమి పురస్కరించుకొని దాతలు పసుల రంజిత్ రెడ్డి మానస దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాదాపు 500 మంది వరకు అన్నప్రసాద వితరణ చేశారు. ప్రతి పౌర్ణమి పురస్కరించుకొని ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆలయ పూజారి అంబ్రేశ్, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్



**వెల్దండ :** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామం. తుంకి బండ తండాకు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 45. లక్షల రూపాయల సిసి రోడ్డు పనులకు శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ భూమి పూజ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముందు చూపుతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ మాజీ ఎంపీటీసీ గోపియా నాయక్ ఎస్టీ సెల్ జిల్లా కోక్ కన్వీనర్ పాండు నాయక్ కాంగ్రెస్ నాయకులు కాటిక రామస్వామి. పోలే.రాజు.రాములు బాలు నాయక్. శీను. కిషన్. రవి. రమేష్ .కేశ్య నాయక్ .విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నోటుకు ఓటును అమ్ముకోవొద్దని అవగాహన




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీనగర్ లో ఇంటింటికి తిరుగుతూ ఓటరు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ ఓటును రాజకీయ నాయకులు ఇచ్చే డబ్బుకు అమ్ముకోవొద్దని, ప్రజల సమస్యలు పరిష్కరించే నాయకుడిని ఎంపిక చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సేవ బృందం సభ్యులు చింటూ, హర్షిత్, సాయి, భారత్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**బాలానగర్ మేజర్ న్యూస్ :** విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ బాలనగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగింది శనివారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ మేరకు పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా, హెచ్ఎంగా, మండల విద్యాధికారిగా, జిల్లా విద్యాధికారిగా పలు రకాల బాధ్యతలను నిర్వర్తించడం జరిగిందని ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభ గుర్తించేందుకు అవకాశం ఉంటుందని, బాధ్యతా క్రమశిక్షణ, ప్రేరణ లాంటి అంశాలు అలవర్చు కుంటారని తెలిపారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు సుజాత దేవి, యాదమ్మ, రాధిక, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వెల్దండ :** మండల పరిధిలోని పెద్దాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో శనివారం. స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు. కలెక్టర్ గా.వైష్ణవి.డీఈఓ గా. వెంకటేష్. ఎంఈఓ గా ఇందు. ప్రధానోపాధ్యాయులుగా. తేజస్విని. వీరితోపాటు మరో 50 మంది విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తమ విధులు నిర్వహించారు అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు. చంద్రుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థినీలకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం చేయాలి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక అరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు మరియు పర్యవేక్షణా అధికారులకు, డాటఎంట్రీ ఆపరేటర్లకు, ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు హెచ్.ఎం.ఐ.ఎస్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యుల తో పాటు ప్రైవేటు హాస్పిటల్స్ కూడా పాల్గొని హెచ్.ఎం.ఎస్ నందు శిక్షణ పొంది ,ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆసుపత్రి యందు జరిగేటటువంటి ప్రసవాలు టీకాల కార్యక్రమం గర్భిణీ స్త్రీల నమోదు మరియు గర్భిణీ స్త్రీల సంరక్షణ ఇతర కార్యక్రమంలో గురించి ప్రతి నెల హెచ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్ నందు ఏ విధంగా నమోదు చేయాలో ఈ శిక్షణా ద్వారా అవగహన కల్పిస్తామని అన్ని ఆసుపత్రులలో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. వచ్చె నెల మార్చ్ మూడో తేదీన పల్స్ పోలియో కార్యక్రమం ఉన్నందున ప్రతి ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించవలసిందిగా ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్నటువంటి హెచ్.ఆర్.ఏ. సైట్లను అనగా ఇటుక బట్టీలు మరియు ఏదైనా కాలువల పనులు, కన్స్ట్రక్షన్ కొరకు ఇతర రాష్ట్రాల నుంచి లేదా ఇతర ప్రదేశాల నుంచి వచ్చి తాత్కాలికంగా నివాసములు ఏర్పరచుకొని పని చేసే వారి పిల్లలను గుర్తించాలని, ఈ కార్యక్రమంలో ఏ ఒక్క చిన్నారిని వదిలేయకుండా నూటికి నూరు శాతం పోలియో చుక్కలు వేసే విధంగా నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా".రవికుమార్ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై పై మాట్లాడుతూ అన్ని ప్రాథమిక అరోగ్య కేంద్రాల పరిదిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి నిర్దిష్ట ప్రణాళికను అందుబాటులో ఉండేటట్లుగా చూసుకోవాలని ప్రణాళికా ప్రకారం నిర్వహించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఎన్.ఎమ్.లకి మరియు అంగన్వాడి సిబ్బందికి ఆశా కార్యకర్తలకు (వ్యాక్సినేటర్లకు) బూతులో పాల్గొనే అందరికీ శిక్షణ ఇచ్చి పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డి.ఎమ్.ఎచ్. ఓ. డా. వెంకట దాస్, ప్రోగ్రామ్ అధికారి డా. రవికుమార్, డా.కృష్ణమోహన్ డా.లక్ష్మణ్, డా.తారా సింగ్ డాక్టర్ ప్రదీప్ డా.భీమా నాయక్ , నరసింహ, సందీప్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ఇతర సూపర్వైజరి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఎగ్జామ్స్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి : ఇంటర్ ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ సురెంధర్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఇంటర్ ఎగ్జామ్స్ కు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఇంటర్ ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సురెంధర్ రెడ్డి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు, ఈ పరీక్షల్లో ఉదయం 8 గంటల 30 నిమిషాలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని 9 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రాలకు అనుమతించబడదన్నారు, కలకుర్తిలో ఏడు సెంటర్లలో ఇంటర్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రథమ సంవత్సరం 1568 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 1258 మంది విద్యార్థులు వివిధ సెంటర్లలో ఎగ్జామ్ కు కేటాయించడం జరిగిందన్నారు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందని సురేందర్ రెడ్డి తెలిపారు. ప్రశాంతత వాతావరణం లో విద్యార్థులు ఎగ్జామ్ రాయాలని అందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని సురేందర్ రెడ్డి వెల్లడించారు.

## జల సాధన సమితి కో కన్వీనర్‌ను సన్మానించిన శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు



**నారాయణపేట మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా రైతులకు సాగునీరు అందించే జీవో 69 నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం కు పరిపాలన అనుమతులు మంజూరు అయినందుకు జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా ను శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆత్మీయ సన్మానము చేశారు. ఈ జీవో అమలు కోసం అలుపెరుగని పోరాటం చేశారని వారు తెలిపారు.పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని జల సాధన సమితి ఆధ్వర్యంలో బిజ్వార్ నుండి నారాయణ పేట వరకు పాదయాత్ర గా వచ్చి కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు అని తెలిపారు.అదే విధంగా బిజ్వార్ నుండి తెలంగాణ అసెంబ్లీ వరకు పాదయాత్ర చేసి పేట జిల్లా రైతుల సాగునీటి కష్టాలు రాష్ట్ర నాయకుల,ప్రభుత్వ దృష్టికి తీసుకొని పోయారని గుర్తు చేశారు. ఈ జీవో కు సంబంధించిన పది మండలాలకు వెళ్లి రైతులతో సంతకాలు సేకరించి ముఖ్యమంత్రి,గవర్నర్,కేంద్ర జల శక్తి మంత్రికి ఉత్తరాలు పంపారని అన్నారు. ఈ జీవో అమలు చేయాలని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ దగ్గర సాగునీటి సాధనకై నిరసన దీక్ష, బిజ్వార్ లో సత్యాగ్రహ దీక్ష, ఈ ఎత్తిపోతలకు సంబందించిన జలాశయాలు అయిన ఊట్కూర్, జాజాపూర్,జయమ్మ చెరువుల దగ్గర నిరసన దీక్షలు చేశారని అన్నారు.అంబేద్కర్,వినాయకునికి,కృష్ణమ్మ తల్లి విగ్రహాలను ఈ జీవో అమలు చేయాలని వేడుకోవడం జరిగింది పేర్కొన్నారు. ఈ జీవో అమలు కోసం అఖిల పక్ష నాయకులను,వివిధ సంఘాల నాయకులకు, విద్యార్థులను, మేధావులను, కార్మికులను, కర్షకులు కలుపుకొని చివరికి జీవో అమలు అయ్యే వరకు పోరాటం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు తప్పకుండా యూనిఫామ్ ధరించాలి: ఎస్ఐ వసంత



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ %శ్రూ% ఆదేశాల మేరకు శనివారం ఉదయం దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో, బస్సు డ్రైవర్లకు పోలీస్ స్టేషన్లో ఎస్సై. వసంత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ ఆటో, బస్సు డ్రైవర్లు వాహనాలు నడుపే సమయంలో యూనిఫామ్ విధిగా ధరించాలని, అలాగే పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకోరాదని, డ్రైవింగ్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు, రాష్ డ్రైవింగ్ చేయరాదని డ్రైవర్లకు సూచించారు. వాహనాలు రోడ్డుపైనే నిలపి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించరాదని తెలిపారు. విద్యార్థులను, కూలీలను పరిమితికి మించి ఆటోలలో ఎక్కించుకుంటే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే డ్రైవింగ్ చేసే సమయంలో ఎవరైనా అపరిచిత, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మోనప్ప ఎల్లప్ప ,తోపాటు ఆటో బస్సు డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అర్ధ నగ్న దీక్ష ప్రారంభించిన ముంపు బాధితుడు,స్పందించని అధికార యంత్రాంగం



రేవల్లి మేజర్ న్యూస్ : తొమ్మిది రోజుల నుంచి బండరాయిపాకులకు చెందిన సుకుమార్ రెడ్డి తనకు రావాల్సిన ముంపు నివాసిత పరిహారం గురించి ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే, కానీ నేటి (శనివారము )వరకూ కూడా సంబంధిత శాఖ అధికారుల నుంచి ఏలాంటి సమాచారం లేకపోవడం వల్ల అధికారుల తీరుకు నిరసనగా అర్ధ నగ్నంగా దీక్ష ప్రారంభించాడు.గత ప్రభుత్వం చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో రెండవ ప్యాకేజ్ ఏదుల ( వీరాంజనేయ)రిజర్వాయర్ లో బండరాయిపాకుల ముంపు గ్రామం, కానీ సంబంధిత గ్రామ పౌరులకు మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు ఎవరూ సరిగా స్పందించకపోవడం శోచనీయం .కాగా ముంపు బాధితునికి వివిధ వర్గాలు,పార్టీల ఆదరణ పెరిగింది, కానీ అధికారులు స్పందించక వారి తీరు మారడం లేదు, పాత బండరాయపాకుల గ్రామంలో ఉన్న ప్రజలు రోజు రోజుకు ఖాళీ అవుతున్నదున,ఇప్పటికే దాదాపు చాలా భాగం ఖాళీ అయిపోయారు, బాధితుడు సుకుమార్ మాట్లాడుతూ గత 36 నెలలు నుంచి ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతున్న పునరావాసము అమౌంట్ ఇవ్వడం లేదు , కొత్త గ్రామంలో లో నివాస స్థలం ఇవ్వలేదు, ఖాళీ అవుతున్నదునా పాత గ్రామంలో దొంగల బెడద ఎక్కువ అయింది, మాకు భద్రత కల్పించాలి అని . అధికారుల తీరును నిరసనగా మేము తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నాం అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు అని పత్రిక ముఖంగా తన బాధను వ్యక్తం చేశారు. ఈ విషయం పై రేవల్లి తహసిల్దార్ లక్ష్మీదేవి సంప్రదించగా వచ్చే వారంలో సుకుమార్ రెడ్డి కి సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారం అవుతుంది అని సమాచారం ఇచ్చారు.

## రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శిగా వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రం ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా వెన్న ఈశ్వరప్ప ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీలో క్రియాశీలంగా పనిచేస్తుండడంతో నా సేవలను గుర్తించి రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి,జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని,రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తానని, ఓబిసి కులాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరికీ అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకొని మూడోసారి భారత ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుంది అని ప్రజల రక్షణ,అభివృద్ధి చెందాలంటే బిజెపి అధికారంలోకి వస్తేనే అన్ని రంగాల వారికి సముచిత న్యాయం జరుగుతుంది అన్నారు.

## రైతుబంధు నిధులను పక్కదారి పట్టించిన అధికారులపై సమగ్ర విచారణ చేపట్టాలి

### - ఎడిఓకు పిడిఎస్యూ ఆధ్వర్యంలో వినతి



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో రైతుబంధు నిధులను పక్కదారి పట్టించిన అధికారులపై సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ కు శనివారం పిడిఎస్యూ రాష్ట్ర నాయకులు హలిమ్ పాషా వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బలిగెర ఏఈఓ గా నిధులు నిర్వహిస్తున్న అధికారి రూ.36 లక్షల పక్కదారి పట్టించి బినామీ బ్యాంక్ ఖాతాలో జమ చేసుకోవడం, అలాగే మండల వ్యవసాయ శాఖ అధికారి గట్టు మండల ప్రజల అందుబాటులో లేకుండా ఉండడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. 64 మంది రైతులకు సంబంధించిన రైతుబంధు డబ్బులు పూర్తిగా బినామీ చేతిలో వెళ్లాయన్నారు. రైతుబంధు నిధులు పడని రైతులకు న్యాయం చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడా జరగకుండా సమగ్రమైన విచారణ చేసి రైతులకు న్యాయం చేయవలసిందిగా వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమములో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**తిమ్మాజిపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని గొరిట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా తోటి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బాటాలను చక్కగా బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా భానుప్రసాద్ జిల్లా కలెక్టర్ గా ఎం శ్రీవాణి డీఈవోగా జి సంగీత మండల విద్యార్థిగా కార్తీక్ మరి కొంతమంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి జుట్టు ఉత్తరయ్య ఉపాధ్యక్షుడు జున్ను వెంకటస్వామి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి తిరుపతిరెడ్డి తిరుమల్ రావు జాంగిర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 26 నుండి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఈనెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు అండర్ -14 బాలుర ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వపి ాస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ బాబు తెలిపారు. జడ్చర్ల మిని స్టేడియంలో టోర్నమెంట్‌కి సంబంధించిన పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం ఏర్పాటులో పిఇటిలు శారద బాయ్, పరశు రామ్, మోయిన్, భానుకిరణ్, రామకృష్ణ, అబ్దుల్లా, రాజవర్ధన్ రెడ్డి, కృష్ణ, రాములు, శ్రీను, పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మా, పరుశరామ స్వామి దేవస్థానం (జమ్మిచెడు)

### - పౌర్ణమి సందర్భంగా ఉదయం 4:00 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన జెడ్పి చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ మరియు పరుశరామ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది వివిధ ప్రాంతాల నుంచి కర్ణాటక, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అమ్మవారిని దర్శించుకుని వారి మొక్కులను చెల్లించుకోవడం జరుగుతుంది. కావున వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి సూచించారు. నడిగడ్డ ప్రజల ఇలవేల్పు అయిన అమ్మవారి దర్శనానికి ప్రతి మంగళవారం శుక్రవారం వేలాది మంది భక్తులు వస్తారు నడిగడ్డ ప్రాంతంలో జములమ్మ అమ్మవారు ప్రతి ఇంటిలో ఏశుభకార్యం జరిగిన మొదటగా అమ్మవారిని మొక్కలను చెల్లించుకుని వివాహ శుభ కార్యాలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు. శ్రీ అమ్మవారి ఆశీస్సులతో జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరికీ రైతులకు వ్యవసాయ రంగంలో పాడి పరిశ్రమలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో దినదిన అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఈవో పురేందర్ గంజిపేట్ శంకర్, నల్ల రెడ్డి, ఎక్స్ కౌన్సిలర్ ఎల్లప్ప, పెద్దోడి రామకృష్ణ సింగల్ విండో డైరెక్టర్, గంజి రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ తిరుమలేష్, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, పులిపాటి వెంకటేష్, నాగేందర్ యాదవ్, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, జమ్మిచేడు ఆనంద్, నాగరాజు, రాముడు,తిమ్మోజి, వెంకటేష్, నవీన్ గౌడ్ నవీన్, సురేష్ కౌన్సిలర్, కొండపల్లి ఈశ్వర్, మదిలేటి యాపదిన్నె, గడ్డం శ్రీను, తెలీగి గోపాల్, ఆత్కురీ కృష్ణయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ పబ్లిక్‌స్కూల్‌లో ఎస్సీ విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** హైదరాబాద్ మరియు బేగంపేట్ పబ్లిక్ స్కూల్లో ఒకటవ తరగతి ప్రవేశం కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాకు రామంతపూర్, బేగంపేట్ పాఠశాలల నుండి ఒక్కొక్క సీటు కేటాయించడం జరిగిందన్నారు. గ్రామీణ షెడ్యూల్డ్ కులాల వారి వార్షిక ఆదాయం ఒక లక్ష యాభై వేలకు మించకుండా ఉండాలని, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రెండు లక్షలకు మించకుండా ఉండాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రం విద్యార్థి పేరు మీదనే ఉండాలని విద్యార్థిని విద్యార్థులు జూన్ 1-2017 నుంచి మే 31-2018 మధ్య జన్మించిన వారే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. మీసేవ కేంద్రాల్లో ఎస్సీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ మార్చి 12వ తేదీ సాయంత్రం 5:00 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిక సమావేశ మందిరంలో లక్కీ డిప్ మార్చి 15న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడును అని తెలిపారు. అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ ఒక ప్రకటనలో కోరారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై అవగాహన




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** సాధినిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గద్వాల నందు కళాశాల ప్రిన్సి పాల్ డాకర్. షేక్ కలందర్ బాషా అధ్యక్ష తన, కళాశాల కెరియర్ గైడెన్స్ సెల్ కన్వన ర్ డాక్టర్ హెచ్ నర్సింహులు ఆధ్వర్యములో ఇండియన్ అకాడమీ ఫర్‌కాంపి టేటివ్ ఎగ్జామ్ సంస్థ సౌజన్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలలో ఉద్యోగ భద్రతతో పాటు, ఆకర్షణీయమైన వేతనంతో మంచి సేవలు అందించవచ్చుని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఐఏసిఈ మేనేజర్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ పూర్తి అయిన తర్వత విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై దృష్టి సారించాలని, విద్యార్థులు తగిన పరిజ్ఞా నాన్ని పెంపొందించుకొని వాటిని సాధించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో స్టాఫ్ సెలక్షన్ కమీషన్, బ్యాంకింగ్ రంగం, రైల్వే రంగంలో అందుబాటలో ఉన్న వివిధ రకాల ఉద్యోగాల గురించి వాటికి సంబందించిన సిలబస్ బస్ ప్రిపరేషన్ విధనాల గురించి వివరించారు. కెరియర్ గైడెన్సెల్ కన్వీనర్ డాక్టర్. ఈ నర్సింహులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పెద్ద ఎత్తున ఉద్యోగం నోటిఫికేషన్లు వెలువడే అవకాశాలు ఉందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ అధ్యాపకులు పి. కృష్ణ మూర్తి, చరిత్ర విభాగ అధిపతి పవన్ కుమార్, టిఎస్కెసి మెంటార్ సుబ్రహ్మణ్యం, హిస్టరీ అధ్యాపకులు బిక్యానాయక్, గోపాల్, రవి, తదితర అద్యాపకులు, కళాశాల ఏఓ మగ్దుల్ అహ్మద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టాల అవగాహనతోనే మెరుగైన సమాజం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత




**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని అచ్చుతాపురం గ్రామంలో లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన లో ప్రభుత్వ పథకాల పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లోక్ అదాలత్ సంస్థ చైర్మన్ ఎం.ఆర్ సునీత మాట్లాడుతూ ప్రజలుతమసమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అనుసంధాన కర్తగా వ్యవహరిస్తుందని తెలిపారు. గ్రామంలో ఉచిత న్యాయ సహాయ కేంద్రాల ద్వారా తమకు అవసరమయ్యే న్యాయ సలహాలు సూచనలు పొందాలని కోరారు. లోక్ అదాలత్ సంస్థ కార్యదర్శి వి. రజిని మాట్లాడుతూ.... లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల పేదలకు ఉచిత న్యాయ సేవలు అందుతాయని తెలిపారు. ప్రజలకు న్యాయ అవగాహన సదస్సులతో పాటు కక్షిదారుల కేసుల సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహించి మెరుగైన సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా చట్టాలు, మోటర్ వెహికల్ చట్టాలు, క్రిమినల్ తగాదాలు వంటి చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయమూర్తులు బి రవికుమార్, శ్రీలత, న్యాయవాదులు బాల నాగయ్య, శ్రీనివాసచారి , కృష్ణయ్య, శ్రీదేవి, రఘు, నరేందర్ బాబు, తిరుపతయ్య, కృష్ణ, ఎంపీడీవో సుదర్శన్, మాజీ సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మి, సింగిల్ విండో డైరెక్టర్ శివ శంకర్ రెడ్డి ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో శనివారం నాడు కాంగ్రెస్ నాయకులు సిసి రోడ్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాలపేట మండల కేంద్రానికి దాదాపు 42 లక్షల నిధులు సిసి రోడ్లకు ఎమ్మెల్యే మెగా రెడ్డిమంజూరు చేయించారని ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోపు ఇంత పెద్ద మొత్తం మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పిరు చంద్రశేఖర్ బాలయ్య వార్డు సభ్యుడు వెంకటయ్య శాంతయ్య శ్రీరాములు కొంకలి కృష్ణయ్య సూపర్ యాదగిరి మెకానిక్ శంకర్ రాములు వెంకటయ్య గట్టయ్య సామెల్ రాములు తదితరులున్నారు.

## వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు నూతన చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ ను శనివారం హైదరాబాద్ లోని హజ్ హౌంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి, గులాం జహీర్, షా ఫైసల్, మూసా జాఊష్, ఫక్రుద్దీన్, ఖాధర్, జహీద్, మహ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన పూర్ణచందర్ : సన్మానించిన చైర్మన్ గట్టు యాదవ్



**వనపర్తి విద్యా విభాగం, మేజర్ న్యూస్ :** వనపర్తి పుర కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం పూర్ణచందర్‌ను శనివారం మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ తన చాంబర్లో పూల మాలలు, శాలువాతో సన్మానించారు. బదిలీపై వెళ్లిన విక్రమ్ సింహారెడ్డి పుర ప్రజలకు ఉత్తమ సేవలు అందించారని, ఆయన స్థానంలో వచ్చిన పూర్ణచందర్ పట్టణ ప్రజల కోసం మరిన్ని సేవలు అందించాలని, పట్టణాన్ని మరింత అభివృద్ధికి దోహదపడే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. టిఆర్ఎస్ కౌన్సిలర్లు పెండెం నాగన్న, కంచరవి, జంపన్న యాదవ్, కాగితాల లక్ష్మీనారాయణ, సమ్మద్, టిఆర్ఎస్ నాయకులు శరవంద, స్టార్ రహీం, నందిమల్ల రమేష్, పాల్గొన్నారు.

## ఇసుక ఫిల్టర్ల పైన దాడులు

### - ఇసుక ఫిల్టర్ల సామాగ్రిని ధ్వంసం చేసిన అధికారులు



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** లట్టుపల్లి గ్రామ పంచాయతీలోని గంగారం గ్రామపంచాయతీలోని వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన ఇసుక ఫిల్టర్లను తాసిల్దార్ జనంపల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో ఎస్సై నాగ శేఖర్ రెడ్డి సిబ్బందితో దాడులు నిర్వహించి ఫిల్టర్లను ధ్వంసం చేశారు దాదాపు 13 మంది ఇసుక ఫిల్టర్ల పైన దాడులు నిర్వహించి సామాగ్రిని ధ్వంసం చేశారు ఎవరైనా అక్రమ ఇసుక ఫిల్టర్లకు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## విద్యార్థుల దాహార్తి తీర్చడానికి త్రాగునీటి వసతి



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల కు వేసేవి కాలమును దాహం తీర్చే ప్రయత్నంలో భాగంగా తాగునీటి వసతి కల్పించినట్లు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పానుపాటి విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో శుద్ధ జలం ఏర్పాటు చేసి విద్యార్థులకు త్రాగునీటి వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలు విపరీతంగా పెరుగుతున్న కారణంగా విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛమైన నీటిని అందించుటకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానుపాటి కృష్ణమ్మ సుంకయ్య దంపతుల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతాను కృషి చేస్తూ మౌలిక వసతుల కల్పనకు చేయూతనందించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. 2018 సంవత్సరం నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మండలంలోని హైస్కూల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హైస్కూలు కు ఇద్దరికీ చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అండగా నిలిచి చదువులో రాణించే విధంగా ప్రోత్సహిస్తూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, విశ్రాంత సైనికుడు మిట్టీ వెంకటయ్య, నల్గొండ పెంటయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

## - మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్







**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలిపారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థు లందరికీ ఉప్పల చాటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఆట దుస్తులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల వెంకటేష్ హాజరయ్యారు, అదేవిధంగా గ్రామంలో పర్యటించి పెండింగ్లో ఉన్న ఇండ్లను పరిశీలించారు, అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చిరంజీవి వెంకట్ రమణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యకు పేదరికం అడ్డు కాకూడదని, విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఎంచుకొని చదువుకోవాలని సూచించారు, గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల కట్టే కార్యక్రమం, మధ్యలో ఆగిపోయిన ఇండ్లకు సిమెంటు, స్టీల్ అందిస్తున్నట్లు తెలిపారు, గ్రామంలోని నిరుపేదలకు, విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణ, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, తలకొండపల్లి ఎంపీపీ నిర్మలశ్రీశైలం, ఖద్దల్ జడ్పీటిసి దశరథ్ నాయక్, కడ్తాల్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, ఎంపీటీసీ సంతోష మల్లేష్ ,మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి నరసింహ ,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, భారత జాగృతి విద్యార్థి విభాగం అధ్యక్షుడు దారమోని గణేష్,యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్,గోపాల్ నాయక్,డొక్క లింగం,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేద్దాం

## - బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రరెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలోవిజయ సంకల్పయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్ర రెడ్డి హాజరై మాట్లాడుతూ రేపు అనగా 25 తేదీన (ఆదివారం) ఉదయం 8 గంటలకు మన జిల్లాలో విజయ సంకల్ప బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు.. ఈ యాత్ర ఎర్రవల్లి చౌరస్తా నుండి రోడ్ షో ఉండవెల్లి, అల్లంపూర్ మీదుగా ఉంటుంది.అనంతరం జోగులాంబ అమ్మవారు దర్శనం అనంతరం వీధి సమావేశం, శాంతినగర్ లో బహిరంగ సభ, అయిజ పాత బస్టాండు లో రోడ్ షో, మరియు మల్దకల్ రోడ్ షో , గద్వాల్ లో రేపు సాయంత్రం 6:00 గంటలకు పాత బస్టాండ్ దగ్గర బహిరంగ సభ ఉంటుంది అని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె. అరుణమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరు కానున్నారని అన్నారు. కావున బిజెపి జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి లు డికె. స్నిగ్ధా రెడ్డి, రవి కుమార్ ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు,అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థి శివా రెడ్డి,గద్వాల అసెంబ్లీ ప్రభారీ రతంగ్ పాండు రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు,మండల అధ్యక్షులు పాల్వాయి రాముడు,హానిమి రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెందొడ్డి వెంకటేశ్వర రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు అనిల్ శ్యాం, పాండు, మోహన్ అసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - వసతి గృహ స్పెషల్ ఆఫీసర్ (ఆడిట్ ఆఫీసర్) శ్రీనివాస్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వసతి గృహ స్పెషల్ ఆఫీసర్ (ఆడిట్ ఆఫీసర్) శ్రీనివాస్ అన్నారు . శనివారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రత్యేక తరగతులకు గైరాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి హాజరు శాతం తగ్గకుండా చూడాలని వసతి గృహ సంక్షేమ అధికారికి సూచించారు విద్యార్థులు ఏ ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చని అన్నారు సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అంతకుముందు వసతి గృహ పరిసర ప్రాంతాలు వంటగది రికార్డులను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి, రుచి చూశారు. విద్యార్థులు భోజనానికి ముందు తర్వాత చేతులు సబ్బుతో కడుకోవాలని అన్నారు. మెనూపకారంగా నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. ఆంజనేయులు, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధికోసమే సంకల్పయాత్ర

## - టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధిపొందడానికే బీజేపీ సంకల్పయాత్రలు చేపట్టిందని టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సంకల్పయాత్రలో కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్న డీకే అరుణ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చి ఎన్నికల్లో ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఈ పదేళ్లలో తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ను లక్ష్యంగా చేస్తూ, ప్రజలను మభ్యపెడుతూ యాత్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ పదేళ్ల కాలంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో ఎందుకు ప్రయత్నించలేదన్నారు. జిల్లాలో కాంగ్రెస్ హయాంలోనే కట్టిన ప్రాజెక్టుల వల్లే సాగునీరు అందుతున్న విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగైపోతుందని, అందుకోసమే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ను ఓడించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మరో అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి విద్యార్థి దశ నుంచి పార్టీలో ఉండి ఒకే సిద్ధాంతం కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. బీజేపీలో సీట్లు అడుగుతున్న డీకే అరుణ, జితేందర్ రెడ్డి లు ఇప్పటివరకు ఎన్ని పార్టీల జెండాలు మార్చారో ప్రజలకు తెలుసన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ జాతీయ నాయకత్వం వివక్ష చూపిస్తుంటే ఇక్కడి నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అధిక సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. సమావేశంలో జిల్లా మీడియా సెల్ సీజే బెనహర్ , నాయకులు సాయిబాబా , లింగంనాయక్, అవేజ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనలతో భయాందోళనలో ప్రజలు

**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని వివిధ గ్రామాలలో వరుస దొంగతనలతో తీవ్ర భయాందోళనకు ప్రజలు గురైతున్నారు గత కొన్ని రోజుల నుండి వరుసగా దొంగతనాలు జరగడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరైతున్నారు 25 రోజుల క్రితం వత్తు గుండ్ల లో పెద్దమొత్తంలో నగదు పట్టపగలే దొంగతనం జరిగింది మొన్న గురువారం ఆయ్యవరిపల్లిలో కూడా నగదు దొంగతనం జరిగింది ఈ విషయాల్లో సదరు పోలీస్ శాఖ అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు కానీ ఆ దొంగతనం విషయంలో పూర్తిగా విచారణ చేసి నిందితులను పట్టుకోవడం లేదనే బలమైన ఆరోపణలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి సంభందిత అధికారులు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తే కొంతవరకైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని మండల ప్రజలు కోరుతున్నారు.

## మన్యంకొండకు పాదయాత్రగా బయలుదేరిన భక్తులు



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరంలాగే ఈ సారి కూడా భక్తులు గున్ముక్ల గ్రామం నుండి మన్యంకొండ వెంకటేశ్వర స్వామి వారి దర్శినార్థం పాదయాత్రగా బయలుదేరారు. ముందుగా ఆంజనేయ స్వామీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిమ్మయ్య గౌడ్, కుమ్మరి నరసింహ, బాలగౌడ్, భీమయ్య గౌడ్, అశోక్ గౌడ్, చంద్రగౌడ్, రఘు గౌడ్, రామలింగం, జనార్దన్,ఆనంద్, నరేష్, కథలప్ప తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మసూత్ర లింగం దగ్గర మహా పడిపూజ

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ బ్రహ్మసూత్ర లింగం (కొచ్చాగుడి), లక్ష్మీగడ్డ నందుగ్రామ మహా పూజ జరుగును కావున, భక్తులు, శివ స్వాములు అందరూ తప్పకుండా హాజరు అయ్యి స్వామివారి కరుణకు పాత్రులు కాగలరని ఇలాంటి బ్రహ్మసూత్ర లింగాలు చాలా అరుదుగా ఉంటాయని ఎన్నో జన్మల పుణ్యం చేసుకుంటే నె ఈ దేవాలయంలో పూజలు అడుగు పెడతారని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ధన్వాడ బ్రహ్మసూత్ర లింగ శివసాములు ఆహ్వానిస్తున్నారు.

## గడ్డివాము దగ్ధం.. ఎమ్మెల్యే సాయం



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్గమై నష్టపోయిన రైతును ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. జడ్చర్ల మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన బండ యాదయ్య అనే రైతు యొక్క గడ్డివాము ప్రమాదవశాత్తు కాలి బూడిదయింది. విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని అక్కడి పరిస్థితిని గురించి ఆరా తీశారు. అనంతరం రైతు యాదయ్యకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా చిన్నా రెడ్డిని నియమించడం పట్ల హర్షం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డిని నియమించడం పట్ల వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రావు మండల వర్కింగ్ అధ్యక్షుడు నరహరి లక్ష్మణ్ దేవరాజ్ యాదవ్ ప్రేమ్ కుమార్ యాదవ్ హెూటల్ శ్రీను మెకానిక్ శంకర్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి : బిజెపి నేత వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప అన్నారు. శనివారం గండీడ్ మండలం జంగం రెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవానికి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రసాద్, ఆలయ అర్చకులు వెంకటేశ్వర చార్యులు, గండీడ్, మహమ్మదాబాద్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ప్రభు నాయక్, కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**రేవల్లి మేజర్‌న్యూస్:** నాగపూర్ గ్రామంలో ఉన్న జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యయులై మరియు జిల్లాస్థాయి అధికారులుగా విద్యార్థులతో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల్ రెడ్డి,మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు బృందం, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం : ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఏదుల మండల కేంద్రానికి చెందిన కుమ్మరి కురుమయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా అదే గ్రామానికి చెందిన పిల్లెల్ల నాగేంద్రం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి 5000 రూపాయలు పంపించారు ఈ రూపాయలను కాంగ్రెస్ నాయకులు కుటుంబాలకు అందజేశారు వీరు మృతి చెందిన విషయాన్ని రేవల్లి గోపాల్పేట మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్ సింగిల్ విండో డైరెక్టర్ గోపాల్ యాదవ్ ఎం ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జానకి రాముడు యాదవ్ మాజీ ఎంపిటిసి వెంకటయ్య చేపల సంఘం అధ్యక్షులు రాముడు యాదవ్ నారాయణ రెడ్డి బొల్లె వెంకటయ్య తిరుపతయ్య అడవి మల్లయ్య కాంతయ్య తదితరులున్నారు.

## లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించాలి - జిల్లా నాయమూర్తి, కె. కుష



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వచ్చే నెల 9వ తేదీన కోర్టు ఆవరణలో జరిగే జాతీయలోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో క్రిమినల్ కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తి కె.కుష అన్నారు. శనివారం ఉదయం కోర్టు ఆవరణలో పోలీసు అధికారులతో న్యాయమూర్తి కుష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అదాలత్ లో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులను గుర్తించి ఇరువర్గాల వారికి రాజీ కుదిర్చి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజీ మార్గమే రాజమార్గమని సూచించి.. రాజీ మార్గం ద్వారా డబ్బులను ఆదా చేసుకోవాలని న్యాయమూర్తి కక్షిదారులకు సూచించారు. ఈ సమావేశంలో మొదటి జిల్లా అదనపు న్యాయమూర్తి పి అనిరోజ్ క్రిస్టియన్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉదయ్ నాయక్, ఆర్డీఓ చంద్రకళ, ఏజిపి కృష్ణారెడ్డి, పిపిలు భవాని, సృజన, డిఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## చదువుతో పేదరికాన్ని జయించాలి - న్యాయమూర్తి గంట కవితాదేవి



**గద్వల ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థి దశలోనే బాగా చదివి పేదరికాన్ని జయించాలని వచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి అన్నారు. శనివారం రెండవ రైల్వేగేటు సమీపంలో ఉన్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లారుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థానానికి చేరుకుని తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. చిన్న వయసులో వివాహాలను వ్యతిరేకించాలని, చదువుపై దృష్టి సారించి మంచి ర్యాంకులు సాధించాలన్నారు. చదువుతోనే పేదరికాన్ని జయించడం సాధ్యమని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని, లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ శ్రావణి, న్యాయవాదులు లక్ష్మన్న, ప్రభాకర్, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా డా.మల్లురవిని ప్రకటించాలి - దారా భాస్కర్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం నమ్మకంగా పనిచేస్తూ, గత ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటు కోసం నిస్వార్థంగా పని చేసి, సీనియర్ నాయకులుగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంతి గా ఉన్న రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ,పార్టీలో సమస్య ఉన్నా ప్రతి చోట పెద్దన్న పాత్ర పోషిస్తూ సమన్వయ పరుస్తూ పార్టీ ముందుకు నడుపుతూ,సామాన్య ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే డాక్టర్ మల్లురవిని నాగర్ కర్నూల్ అభ్యర్థిగా ప్రకటించాలి. డా.మల్లురవిని ఎంపీగా ప్రకటించుకొని, గెలిపించికొని, వారు పార్టీ కోసం పనిచేసిన కష్టానికి బదులుగా తగిన గౌరవాన్ని ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ పైన, నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తలపైన ఉంది అని ఒక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా భావిస్తున్నాను.

## మున్సిపల్ బడ్జెట్ పై సమావేశం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ సత్యం అధ్యక్షతన మున్సిపల్ బడ్జెట్ పై సమావేశం నిర్వహించారు. సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పట్టణ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు, మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా అధికారులు ప్రజా ప్రజలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. 2023-24 (31.01.2024 వరకు) సంవత్సరపు ఆదాయము %డ% ఖర్చుల వివరాలు కౌన్సిల్ లో ప్రవేశపెట్టారు. 2024-25 సంవత్సరపు బడ్జెట్ అంచనాలు సమర్పించడం జరిగిందన్నారు, 2023-24 ఆదాయము రూ. 8.85.04 %డ% వ్యయము రూ .8.76.81, 2024-25 అంచనాలు ఆదాయము రూ.2.651.90 %డ% వ్యయము రూ.2. 622.95. కోట్లు ఉంటుందని మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్ తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఎండి షాహెద్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, టిపిఓ, ఏఈ, అకౌంటెంట్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అనాధ పిల్లల ఆశ్రమాన్ని వీక్షించిన పదవ బెటాలియన్ కమాండెంట్



**గద్వాల మేజర్ న్యూస్:** ఏడీజీపీ స్వాతి లక్రా ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పదవ బెటాలియన్ కమాండెంట్, సిబ్బంది గద్వాలలో ఉన్న అనాధ పిల్లల ఆశ్రమాన్ని వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కమాండెంట్ ఎన్.వి సాంబయ్య చేతులమీదుగా డిక్షనరీలు, ఛార్ట్స్, బుక్స్ డైనింగ్ టేబుల్స్, షూస్, పెన్స్, పెన్సిల్స్ మరియు తిను బండారాలు పండ్లు, బిస్కెట్స్ పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడుపేటలో 2 గంటల విద్యుత్ అంతరాయం

**మహబూబ్‌నగర్ (నారాయణపేట) మేజర్‌న్యూస్:** నారాయణపేట పట్టణంలో చిల్డ్రన్స్ హాస్పిటల్ 11 కే వి ఫీడర్ మరమ్మత్తు పనుల్లో భాగంగా ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని స్థానిక ఏఈ ముహమ్మద్ రఫీ తెలిపారు. ఎస్పీ కార్యాలయం నుండి స్థానిక కోర్టు వరకు హజికన్ పేట, రవి తేజ స్కూల్, ఓల్డ్ బస్ స్టాండ్ ఏరియా మున్సిపల్ కాంప్లెక్స్,ఇంద్ర భవన్ హెూటల్ ఏరియా, చిల్డ్రన్ హాస్పిటల్ వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు, సహకరించగలరని కోరారు.

## ఆందోళనకు గురి కావద్దు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ఆందోళన గురి కావద్దని మానసిక విశ్లేషకులు హిమబిందు విద్యార్థులకు సూచించారు. జడ్చర్ల మైనార్టీ గురుకుల (బాలిక) పాఠశాలలో జడ్చర్ల ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పై మెళకువలు వివరించారు. మానసిక ఒత్తిడి ఆందోళన అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ జ్యోతి, హెల్త్ కౌన్సిలర్ విష్ణు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు సంబరాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వంమాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డికి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా నియమించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్ష వ్యక్తం చేస్తూ టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉపముఖ్యమంత్రిబట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు మండల అధ్యక్షులు గణేష్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరహరి ఎల్ల గౌడ్ టౌన్ అధ్యక్షుడు లక్ష్మణ్ జిల్లా ఆర్టిఏ చైర్మన్ కొంకి రమేష్ మండల యూత్ అధ్యక్షులు జుట్టు మధు ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్ తదితరులున్నారు.

## ఇంట ర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : ఎస్ఎఫ్ఐ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో పరీక్షల సెంటర్ల దగ్గర విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తరగతి గదిలో ఫ్యాన్లు మరియు లైట్స్, అదేవిధంగా తాగునీటి సౌకర్యం మరియు మౌళిక వసతులు కల్పించండి. గ్రామాల నుంచి చాలామంది విద్యార్థులు పరీక్ష వ్రాయడానికి వస్తుంటారు. 5 నిమిషాలు ఆలస్యం అయినా లోపలికి అనుమతించాలని, ఇంటర్మీడియట్ విద్యాధికారి %ణ×జూ% గారికి వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ మహబూబ్ నగర్ జిల్లా నాయకులు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్. అధ్యక్షుడు భరత్. నాయకులు రాము పాల్గొన్నారు.

## గోదాంలో వరి బస్తాల దొంగతనం



**చిన్నంబావి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పెద్దదగడ గ్రామ శివారులో గల గోదాంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గోదాంలోకి చొరబడి 300 వరి బస్తాలు తరలిస్తుండగా విషయం తెలుసుకున్న పోలీసులు వారిని పట్టుకొన్నారు. ఎస్సై పబ్బుతి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో ఒక డీసీఎం ఒక బులోరా వాహనంలో కొందరు వ్యక్తులు గోదాంలోకి చొరబడి వరి ధాన్యాన్ని తరలిస్తుండగా విషయం తెలుసుకున్న పోలీసులు వారిపై దాడి చేయగా వాహనాలను వదిలి పారిపోతుండగా కొందరు వ్యక్తులను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని ఎస్సై రమేష్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముకురాల గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కంచి బాలయ్య మృతి చెందారు. శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకుడు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు, అనంతరం కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతాప్ రెడ్డి, రేణు యాదవ్, లక్ష్మారెడ్డి, కొండల్ రెడ్డి, నరేందర్ రెడ్డి,కొములయ్య ,రాములు ,సిద్దయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

## మహిళల భద్రతే సఖి లక్ష్యం



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని ఎస్విఎం డిగ్రీ కాలేజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం సఖి అడ్మినిస్ట్రేటర్ కవిత ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ నాగరాజు గౌడ్ మరియు పోలీస్ సిఐ టాటా బాబు హాజరైనారు వీళ్లు సఖి సెంటర్లో మహిళలు ఉపయోగించుకోవాలని అన్నారు మహిళల సమస్యలు ఏమైనా ఉంటే సంప్రదించినట్టయితే వాళ్లు మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు మీకు ఏమైనా సమస్యలు ఉంటే 181 కాల్ చేసి మీ సమస్యను తెలుపగలరు అని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిపిఓ నరసింహ, హబ్ నుంచి జోష్ణ, పద్మావతి, నవీన్, శివ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో ఉజ్వల భవిష్యత్తుకై ముందడుగు



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రసాయనశాస్త్రం మరియు సాంకేతికతలో అభివృద్ధి చెందుతున్న పోకడలపై శనివారం రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించారు . వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు 182 పరిశోధక పత్రాలు సమర్పించారు పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రదర్శనలో పరిశోధక అంశాలను విశదీకరించారు. సావనీర్ ఆవిష్కరణ జాతీయ సదస్సుకు సంబంధించిన సావనీర్ను ఎన్టీఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్, ప్రొఫెసర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ ఎం చంద్ర కిరణ్, డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ కె. తిరుమలేష్ ఆర్ లావణ్య గంగాధర్ అమీనా ముంతాజ్ జహాన్ ఆవిష్కరించారు. రసాయన శాస్త్ర ప్రాముఖ్యతను గుర్తించాలి. గౌరవ అతిథిగా విచ్చేసినటువంటి ప్రొఫెసర్ ఎం జైపాల్ రెడ్డి డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ పాలమూరు యూనివర్సిటీ మాట్లాడుతూ, విద్యార్థులు లైఫ్‌సైన్స్ లోని వృక్షశాస్త్రం, జంతుశాస్త్రంతో పాటు కెమిస్ట్రీని వదిలి కంప్యూటర్ సైన్స్, మైక్రో బయాలజీ, బయోటెక్నాలజీ వంటి వాటిపట్ల మక్కువ చూపిస్తున్నారు కానీ, సమస్త మూలకాల నిర్మాణం మానవ పరిణామంలో పాల్గొనే మూలకాల ప్రాధాన్యతను అందించేది రసాయన శాస్త్రం కాబట్టి మనిషి ఉన్నంతకాలం కెమిస్ట్రీ అవసరం. కరోనా కాలంలో ఫార్మా ఇండస్ట్రీస్ వారే పనిచేశారు .మనదేశంలో హైదరాబాదులోని యాంటీ వైరల్ డ్రగ్స్ కరోనా వ్యాధి నిర్మూలనకు ప్రపంచ దేశాలకు అందించిన ఘనత మన హైదరాబాదే అని గర్వంగా చెప్పుకోవచ్చు మన మహబూబ్నగర్ పరిసర ప్రాంతమైన జడ్చర్లలో ఎన్నో ఫార్మా ఇండస్ట్రీస్ ఉన్నాయంటూ హైదరాబాదులోని హెచ్ఆర్డిసి సంస్థ ద్వారా ఎంతోమంది విదేశాల్లో చదువుకోవడానికి ప్రోత్సహిస్తుంది. కార్యక్రమంలో కళాశాల సీపీడీసీ మెంబర్ నాగేంద్ర స్వామి, రసాయన శాస్త్రంలో విశ్రాంత అధ్యాపకులు లక్ష్మణ్ గౌడ్, దశరథ్, స్వామి, మహమ్మద్ రషీద్ గారు అలాగే రసాయన శాస్త్ర అధ్యాపకులు జి స్వాతి, కళమ్మ, డాక్టర్ ఎం ప్రవీణ్ కుమార్ , ఎన్ మార్కండేయ, రాజేశ్వరి, మనెక్క, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన వనపర్తి విద్యార్థి



**వనపర్తి విద్యావిభాగం, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాసంవత్సరం భౌతిక శాస్త్ర ఫోరం అధ్యక్ష కార్యదర్శులు అజయ్ సింగ్, రాజశేఖర్, జీవ శాస్త్ర ఫోరం అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఆన్లైన్ లో నిర్వహించినటువంటి పరీక్షలో దాదాపుగా 55 మంది విద్యార్థులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రాతినిథ్యం వహించడం జరిగింది. ఇలాంటి పరీక్షలో వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జానకిరామ్ 47 మార్కులు(50 మార్కులకు) సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది. గైడ్ టీచర్‌గా గురురాజ్ వ్యవహరించడం జరిగింది. అలాగే రెండవ స్థానంలో జగిత్యాల విద్యార్థిని వైష్ణవి 45 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలవడం జరిగింది. వనపర్తి జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు బాణం విష్ణు, మధుసూదన్ రావు, అలాగే బయోసైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జునుడు, మల్లేష్, ఉపాధ్యాయ బృందం గైడ్ టీచర్లకు అందరూ ఈ పరీక్షా విధానాల్లో పాల్పంచుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో సైన్స్ టాలెంట్ టెస్టులో వనపర్తి జిల్లా నుంచి మొదటి బహుమతి పొందిన జానకిరామును జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎం.గోవిందరాజు, అకాడమీ మానిటరింగ్ అధికారిమహానంది, భౌతికశాస్త్ర, జీవశాస్త్ర అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యాయులు అభినందించారు.

## న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ అయిజ మున్సిపాలిటీలో కాకతీయ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలనా దినోత్సవం లో భాగంగా ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐజ ఎస్సై విచ్చేయడం జరిగింది. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నంత పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం అని అన్నారు..బాల్య దశ నుండి విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీయాలనే ఆలోచనతో పాఠశాల స్థాయిలోనే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకత్వ లక్షణాలను అభివృద్ధి పరిచేందుకు క్రమశిక్షణను పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం దోహద పడుతుందని విద్యార్థుల్లో ఒక ఆకాంక్షను ఏర్పరుస్తుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్గా మోక్షిత, డి ఈ ఓ శిరీష, ఎంఈఓ, వెన్నెల, కరస్పాండెంట్ గా కీర్తన, ప్రిన్సిపల్ గా అఖిల పాఠశాల బృందం పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి : జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



**మహబూబ్ నగర్ (నారాయణపేట )మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తాగునీరు వేసవి ప్రణాళిక పై డీపివో, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు ఎంపీలు ఏఈలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సమస్యను గుర్తించి, వెంటనే పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని దామరగిద్ద, మద్దూర్, కోస్గి, నారాయణపేట, మక్తల్, ఊట్కూర్, మాగనూరు, కృష్ణ, మరికల్, ధన్వాడ మండలాలలోని గ్రామాలలో బల్క్ నీటి సరఫరా జరుగుతుందా లేదా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. దామరగిద్ద మండలంలోని ఏడు గ్రామాలు, ధన్వాడ మండలంలోని నాలుగు గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యను అక్కడి స్థానిక నీటి వనరులను వినియోగించుకొని పరిష్కరించాలని ఆయా మండలాల ఎంపీడీవోలు ఏఈలను ఆదేశించారు. తాగునీటి పైప్ లైన్ ఉన్నా.. కనెక్షన్లు ఇవ్వని ఇళ్ళు ఎన్ని? కనెక్షన్ లు ఉన్నా తాగునీటి సరఫరా జరగని గ్రామాలు ఎన్ని ? పైప్ లైన్ మరమ్మతులు చేయాల్సిన గ్రామాలు, కొత్త పైప్ లైన్ వేయాల్సిన గ్రామాలను గుర్తించి వాటికి భగీరథ ఏఈలతో టెక్నికల్ ఎస్టిమేట్లు వేయించి, గ్రామపంచాయతీ నిధులు, లేదా జనరల్ ఫండ్, ఎస్ ఎఫ్ సి నిధుల ద్వారా ఆయా సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఎంపీడీవోలను అదనపు కలెక్టర్ ఆదేశించారు. మార్చి రెండో వారం కల్లా సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా జరగకపోతే రిజిస్టర్లో నమోదు చేసి జిల్లా పంచాయతీ అధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథ, ఎంపీడీవో, ఏఈలు, ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, మిషన్ భగీరథ డి ఈ, ఏఈలు, జిల్లాకు చెందిన ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ఘనంగా పబ్బతి అంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠోపన ఉత్సవం ప్రారంభం





**లింగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వద్దే రాయవరంలో శ్రీ పబ్బజంజనేయ స్వామి నూతన దేవస్థానము ప్రారంభోత్సవం తో పాటు 26 తేదీ వరకు కొనసాగే ధ్వజస్తంభ ప్రతిష్టాపనొత్సవ వేడుక సాంప్రదాయ రీతిలో శనివారం సాయంత్రం ప్రారంభం అయ్యాయి. ఆలయ ప్రతిష్టాపన ఆచార్యులు దైవజ్ఞ ఎం కృష్ణమోహన్ శర్మ ఆధ్వర్యంలో పూజారులు శాస్త్రోక్తంగా గణపతి పూజ, పుణ్య వాచనము, ధ్వజారోహణము, మంటపరాధనా, ఋత్వికరణము, మహా మంగళ హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాదాల వితరణ, సాయంత్రం ఐదు గంటలకు అగ్నిప్రాజ్వలనము, దంపతులచే, భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. సుదూర ప్రాంతాలలో ఉన్న బంధుమిత్రులు తరలి రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ రెండవ ఎస్ఐ రామరాజు

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పట్టణ రెండవ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రామరాజు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె.మూర్తి ని మర్యాద పూర్వకంగా కలిశారు. సాధారణ బదిలీలలో భాగంగా జిల్లా ఎలక్షన్ సెల్ ఇంచార్జ్ ఎస్సైగా ఉన్న రామరాజు పట్టణ రెండవ ఎస్సైగా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్య పరిష్కరించే దిశగా హామీ ఇస్తూ బాధితులకు ధైర్యాన్ని కల్పిస్తూ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎటువంటి పెండెన్సీ లేకుండా చూడాలని, త్వరితగతిన దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు.

## ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కె.టి దొడ్డి మండలం పరిధిలోని మైలగడ్డ గ్రామానికి చెందిన జయన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.1.50 లక్షలు మంజూరు కాగా.. శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి లెటర్ ను అందజేశారు. మాజీ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా సిద్ధం

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మహబూబ్‌నగర్ (నారాయణపేట) మేజర్‌న్యూస్:** జిల్లాలోని నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఓటరు జాబితాలను పారదర్శకంగా తయారు చేయడం జరిగిందని నారాయణపేట జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో డబుల్ డబుల్ ఓటర్లను పూర్తిగా తొలగించడం జరిగిందని, అలాగే పేరు, చిరునామా, పుట్టిన తేది వివరాలను సరి చేయడం జరిగిందని చెప్పారు. ఒకే ఓటరు పేరు రెండు పోలింగ్ కేంద్రాలలో ఉండ కుండా జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్ల గురించి కలెక్టర్ వివరించారు. పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. నారాయణపేట నియోజకవర్గంలో 977 మంది, మక్తల్ నియోజకవర్గంలో 950 డబుల్ ఓటర్లను తొలగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజక వర్గంలో తొలగించిన ఓటర్ల లిస్టు ఇవ్వాలని ఆ నియోజకవర్గానికి చెందిన రాజకీయ పార్టీ నాయకుడొకరు కలెక్టర్ ను కోరారు. మక్తల్‌తో పాటు నారాయణపేట నియోజకవర్గంలోనూ తొలగించిన డబుల్ ఓటర్ల లిస్టులను వచ్చే సమావేశంలో ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయా%శీ%క్ మిత్తల్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బొదిగల శ్రీనివాస్, రఘురామయ్య గౌడ్, యూసుఫ్ తాజ్, వెంకట్రాంరెడ్డి, శ్యామ్ చౌద్రి, ఎన్నికల విభాగానికి చెందిన రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 45 లక్షల రూపాయల సిసి రోడ్లకు భూమి పూజా చేసిన జెడ్పిచైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ సహకారంతో మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద 45 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో పలు వీధులలో సిసి రోడ్లు పనులకు జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా కొబ్బరికాయ కొట్టి పూజ చేసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ గ్రామంలో సరైన రోడ్లు లేకపోవడంతో పురవీధులలో మురుగునీటి సమస్యతో బాధపడుతున్న విషయం తన దృష్టికి తీసుకు రావడంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తు జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ సిసి రోడ్లు పనులకు శ్రీకారం చుట్టి నట్లు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, అల్వాల రాజశేఖరరెడ్డి, శేక్షావలి,పెదొడ్డి రామకృష్ణ,సద్దనోముపల్లి గోపాల్, ఎల్కూర్ తిమ్మప్ప, నరసింహులు, జంగం శేఖరయ్య,ఆర్.నాగరాజు, విజయ్ ఉన్నారు.

# బిజెపిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

### - జిల్లా బిజెపి అధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ చేపట్టిన విజయ సంకల్పయాత్ర కు మంచి స్పందన ప్రజల నుంచి స్పందన వస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఓ కాంగ్రెస్ నాయకుడు ఒక జాతీయ పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ఉండి బిజెపి చేపట్టిన సంకల్ప యాత్రను అదొక విహారయాత్ర అనడం సరికాదన్నారు. వెంటనే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పాలన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజం కానీ వ్యక్తిగత విమర్శలు ఉండరాదన్నారు. ప్రజలు మీకు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని వారి అభివృద్ధికి పాటుపడాపలన్నారు. పద్ధతి మార్చుకోకపోతే రెట్టింపు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. నియోజకవర్గంలోని కోయిల్ సాగర్ క్రింద రైతుల పంట పొలాలకు 15 రోజులకోసారి నీళ్లు వదులుతున్న సంగతిని గుర్తుపెట్టుకోమన్నారు. సమయానికి నీళ్లు రాక రైతుల ఇబ్బందులు పడుతున్నారన్నారు. మీ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ జీవిత ప్రస్తావనం మొదలుపెట్టింది తెలుగుదేశం పార్టీలో మరి ఆయన ఎందుకు కాంగ్రెస్ లోకి వచ్చిందని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో మనుగడ లేదు కాబట్టి ప్రజలకు సేవ చేయాలంటే మరో పార్టీ అవసరం కాబట్టి ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు భావి స్తున్నానన్నారు. మా నాయకురాలు అరుణ కూడా దేశంలో కాంగ్రెస్ కు కాలం చెల్లింది అనుకోని ప్రజా జీవితంలో ఉండి ప్రజలకు సేవ చేసే అవకాశం భారతీయ జనతా పార్టీ లోనే ఉందని భావించింది బిజెపిలో చేరిందన్నారు. స్వయాన ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీకి వంద కోట్ల రూపాయలు నిధులు కేటాయించింది కేంద్రం ఇది నిజం కాదా అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. వ్యక్తిగత జీవితాల పైన విమర్శిస్తూ ప్రజలు కాంగ్రెస్ కిచ్చిన అవకాశాన్ని వృధా చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ వైఖరి మార్చుకోకుంటే అదే తరహాలో భారతీయ జనతా పార్టీ ప్రతి విమర్శలు చేయడానికి కూడా వెనకడుగు వేయరు తస్మాత్ జాగ్రత్తని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ వర్ధన్ రెడ్డి, క్రిస్టియన్ నాయక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య ,పట్టణ అధ్యక్షుడు నారాయణ యాదవ్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్ .తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలలు హాల్‌టికెట్ ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### - జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకట్ రమణ



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 28వ తేదీ నుండి ప్రారంభ మవుతున్నాయని, జిల్లాలో కొన్ని ప్రైవేట్ కళాశాలల మాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేస్తున్నాట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తే ఇంటర్ బోర్డ్ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ ఒక ప్రకటనలో హెచ్చరించారు. అదేవిధంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని నేరుగా tsbie.cgg.gov.in వెబ్సైట్ ద్వారా నేరుగా డౌన్ లోడ్ చేసు కాని పరీక్షలకు హాజరు కావచ్చు అన్నారు. డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ పై ప్రిన్సిపాల్ సంతకం కూడా అవసరం లేదని, ఈ సమాచారాన్ని అన్ని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు ఇదివరకే ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థు లెవరూ ఆందోళనా చెందవద్దని పరీక్షలకు నిర్భయంగా హాజరుకావాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**వంగూరు మేజర్ న్యూస్ :** చారకొండ మండల పరిధిలోని సిరిసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధి కి కృషి చేయనున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన శనివారం స్థానిక నాయకులతో కలిసి 10 లక్షల నిధులతో దేవాలయ రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చెందిన ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నందున వారి సహాయ సహకారాలతో సిరిసనగండ్ల దేవస్థానాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు. సీసనగండ్ల దేవస్థానాన్ని 100 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని ఉన్నట్లు తెలిపారు. మొదటి విడతగా 50 కోట్ల నిధులను సీఎం గారిని కోరనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పరంగా కాకుండా భక్తులు దాతలను కూడా భాగస్వామ్యం చేయాలని ఆలోచిస్తున్నట్టు తెలిపారు. దేవాలయాన్ని అభివృద్ధి పరుచుటకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్ కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## పురకమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. పూర్ణచందర్



**వనపర్తి విద్యావిభాగం, మేజర్‌న్యూస్:** ఎప్పుడెప్పుడు కమిషనర్ వస్తాడా ఎదురుచూసిన పుర ప్రజల ఆకాంక్షకు లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీ కొత్త కమిషనర్ గా పూర్ణచందర్ శనివారం తన చాంబర్లో పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో మిర్యాలగూడలో పనిచేస్తున్న ఆయన వనపర్తికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుర ప్రజలకు పౌర సేవలు అందించడంతోపాటుగా, రానున్న వేసవికాలంకి అనుగుణంగా తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించి, ఎప్పటికప్పుడు కార్యాలయ సిబ్బందితో రివ్యూ మీటింగ్ పెడుతూ.. జిల్లా కేంద్రంలో ఉన్న పెండింగ్ పనులు, హరితహారం, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. పుర ప్రజలకు పౌర సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది, కౌన్సిల్ సభ్యులు, పూలమాలతో శాలువాతో ఆయనను సన్మానించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరెడ్డి, ఏఈ భాస్కర్, మెప్మా సిబ్బంది బాలరాజ్, యువరాజ్, సుకన్య, సరస్వతి, రెవెన్యూ సిబ్బంది ఆంజనేయులు, శివ, తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య
www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903